క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని 9 మంది బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజవర్గంలో సీఎం సహాయ నిధి ద్వారా కోట్లాది రూపాయలు బాధితులకు మంజూరు చేశారని తెలిపారు. ఇటీవల ఒకే వ్యక్తికి రూ.27.70 లక్షలు మంజూరు చేశారని ప్రజలపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆచారికాలనీ గంజికుంట శివారెడ్డి, పిట్టా భద్రమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొండగోపాలస్వామి ఆలయ ప్రదేశాన్ని పరిశీలించిన డీఎఫ్‌ఓ



ఎకో టూరిజం పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న సోషల్ ఫారెస్టు డీఎఫ్ఓ

అట్లూరు : లంకమల్లేశ్వర అభయారణ్యంలో వెలసిన కొండగోపాలస్వామి ఆలయ ప్రదేశాన్ని బుధవారం సోషల్ ఫారెస్టు డీఎఫ్ఓ నాగార్జునరెడ్డి, సిద్దవటం రేంజ్ అధికారి కళావతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగోపాలస్వామి ఆలయ ప్రదేశంలో ఎకో టూరిజం పార్క్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఎకో టూరిజం పార్క్ ఏర్పాటు విషయమై ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

సొసైటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

ప్రొద్దుటూరు : మండలంలోని లింగాపురం ఆంధ్రప్రగతి రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్‌ను బుధవారం నాబార్డ్ జిల్లా అధికారి విజయ్ విహారి, ఆప్కాబ్ అధికారి శంకర్ సందర్శించారు. సొసైటీలో రైతులకు అందిస్తున్న సేవలను వారు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఈ సొసైటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. సొసైటీ పరిధిలో ఉన్న తాళ్లమాపురం గ్రామంలో జేఎల్‌జీ, డైరీ డెవలప్‌మెంట్ చేస్తున్న మహిళలను, అక్కడున్న ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వారిని కలిసి వారు మాట్లాడారు. సొసైటీ అందిస్తున్న సేవలను రైతులకు వివరించారు.

రైతులకు నష్ట పరిహారం అందివ్వాలి

చాపాడు : బెంగుళూరు – విజయవాడ నేషనల్ ఎక్స్‌ప్రెస్ గ్రీన్‌ఫీల్డు హైవే నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన మండల పరిధిలోని రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం భూ పరిహారం పంపిణీ అమలుపై రెవెన్యూ సిబ్బందితో ఆర్డీఓ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. హైవేలో భూములు కోల్పోయిన రైతులకు చాలా మందికి నష్ట పరిహారం ఇప్పటికే అందిందన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న రైతులను గుర్తించి వారి వివరాలను సేకరించి వెంటనే వారికి నష్ట పరిహారం అందేలా చూడాలన్నారు.

10 వేల మందికి అన్నదానం




అన్నప్రసాదాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, శివచంద్రారెడ్డి


ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక కొర్రపాడు రోడ్డులోని కొనిరెడ్డి ఫౌండేషన్ కార్యాలయం ఆధ్వర్యంలో 22 గణేష్ ఉత్సవాల మండపాలకు అన్నప్రసాదం వండించి తరలించి భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు అందరూ కలిసి చేసుకునే పండుగ వినాయక చవితి అన్నారు. ఈ వేడుకల్లో కొనిరెడ్డి ఫౌండేషన్ వారు భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ భక్తులకు అన్నప్రసాదం అందించాలనే ఉద్దేశంతో ఉత్సవ కమిటీల వారికి బుధవారం 10వేల మందిపైగా భక్తులకు సరిపడే అన్న ప్రసాదాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు.


ఆసరా చెక్కులు పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక పదో వార్డులోని ఆరు డ్వాక్రా గ్రూపు సంఘాలకు మూడేళ్లకు సంబంధించిన వైఎస్సార్ ఆసరా నిధులు రూ.7.35 లక్షల విలువల చెక్కులను బుధవారం కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి అందించారు. పదో వార్డు పరిధిలోని డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు పూజలు









మిట్టమడివీధిలోని పులివాహన గణపతి, రామేశ్వరంలో ఏకదంతుడు, రామేశ్వరంలో వెంకటేశ్వర గణపతి, రామాలయం వద్ద బొజ్జగణపయ్య

ప్రొద్దుటూరు కల్చరల్ : వినాయక చవితి సందర్భంగా కొలువు దీరిన బొజ్జ గణపయ్య మండపాలల్లో పూజలందుకుంటున్నాడు. బుధవారం పలు కమిటీల వారు ఏకదంతునికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని అర్చించారు. కొన్ని ఉత్సవ కమిటీల వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు ఉత్సవ కమిటీల వారు రంగవల్లుల పోటీలు, భక్తిగీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉత్సాహంగా గడిపారు. కొందరు ఉత్సవ కమిటీల వారు గణనాథుని లడ్డూ వేలం పాట నిర్వహించి కామనూరు బ్రిడ్జి వద్దకు నిమజ్జనానికి తరలించారు.

రూ.2.12 లక్షలు పలికిన లడ్డూ వేలం

స్థానిక రాజరాజేశ్వరి కాలనీలో శ్రీ సాయిరాజేశ్వరి గణపతి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణపతి చేతిలోని లడ్డూ వేలంపాటను నిర్వహించారు. శేశెట్టి సురేష్ రూ.2.12లక్షలకు, వెండి నాణాన్ని కాత్యాయణి కన్‌స్ట్రక్షన్ వారు రూ.43 వేలు, రూ.200నోట్ల కట్టను సి.వెంకట గోపాల్‌రెడ్డి రూ.55వేలకు, చెరుకు గడను సీకే ప్లేవుడ్ నిర్వాహకులు రూ.3016లకు చేజిక్కించుకున్నారు.

నిమజ్జనానికి గణపయ్య

రాజుపాళెం : దలంలోని గోపాయపల్లె, సోమాపురం, అర్కటవేముల, పర్లపాడు తదితర గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను భక్తులు నిమజ్జనానికి తీసుకెళ్లారు. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండలంలోని వెల్లాల, కూలూరు, టంగుటూరు, తొండలదిన్నె గ్రామాల సమీపాల్లో ఉన్న కుందూ నదిలో నిమజ్జనం చేశారు. ఎస్ఐ రాజగోపాల్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ సుబ్బారెడ్డి బందోబస్తు నిర్వహించారు.







రూ.2.12లక్షలతో లడ్డూ చేజిక్కించుకున్న సురేష్, రాజుపాళెం : కుందూ నదిలో వినాయకుడిని నిమజ్జనం, నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏఎస్పీ

వైభవంగా వినాయకుడి నిమజ్జనం

చాపాడు : వినాయక చవితి పురస్కరించకుని గ్రామాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలను బుధవారం మండలంలోని సీతారామాపురం, అన్నవరం గ్రామాల వద్ద గల కుందూనదిలో నిమజ్జనం చేశారు. కుందూనది వద్ద ఎస్ఐ మైనుద్దీన్ పర్యవేక్షణలో బందోబస్తు నడుమ నదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

■ మండలంలోని రాజువారిపేటలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా స్వామి వారి లడ్డూకు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకుడు కొత్తపల్లె ప్రదీప్‌కుమార్‌రెడ్డి రూ.40వేలకు దక్కించుకున్నాడు.

లడ్డూ వేలంలో రికార్డు ధర

ఖాజీపేట : ఖాజీపేట మండలంలో 81 విగ్రహాలను పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో కొలువుదీర్చారు. బుధవారం రోజున 60 విగ్రహాలను భారీ ఊరేగింపుగా నిమజ్జనం చేశారు. ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.కొత్త ఏటూరు గ్రామంలో వినాయకుని నిమజ్జనం పురస్కరించుకుని స్వామి వారి లడ్డూ వేలం పాట నిర్వహించారు. మూలే చిన్న గోపాల్‌రెడ్డి రూ. 1,53,000 వేలం పాడి దక్కించుకున్నారు. అలాగే పత్తూరు గ్రామంలో చీకటి శ్రీనివాసులు రూ. 45,000, బి.కొత్తపల్లె గ్రామంలో రెడ్డం అంకిరెడ్డి రూ. 20,000 ఖాంఖాన్ పల్లె గ్రామంలో గడ్డం గంగాధర్ రూ. 32,000, అగ్రహారంలో కొమ్మరాజు శ్రీనివాసులు రూ .14,000, అంబేడ్కర్ సర్కిల్ వద్ద కల్లూరి సౌభాగ్య కుటుంబ సభ్యులు రూ 20,000 వేలం పాట పాడి స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు.

కోలాహలంగా విగ్రహాల ఊరేగింపు

మైదుకూరు : మైదుకూరులో నిమజ్జనం కోసం బుధవారం వినాయకుని విగ్రహాలను కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన మండపాల నుంచి గణేసుని విగ్రహాలను ట్రాక్టర్లపై భాజాభజంత్రీలు, బ్యాండ్ మేళం, బాణసంచాతో ఊరేగించారు.

బ్రహ్మంగారిమఠం : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం గణేషుని నిమజ్జనం ఘనంగా చేశారు. మండపాల్లో ఉన్న స్వామి లడ్డు, దీపాలు, వెండి వస్తువులు నిర్వాహకులు వేలం వేశారు. గొడ్లవీడు గ్రామంలో వెండి ప్లేట్లు, లడ్డు కలుపుకొని కనుపర్తి బాలసిద్దారెడ్డి రూ. 1,45,000 , కలశం చెంబు రూ. 72 వేలకు కనుపర్తి పద్మావతి, కుంకుమ భరిణె కనుపర్తి గోపాలకృష్ణారెడ్డి, చెరుకులు రూ. 6 వేలకు బహిరంగ పాటలో దక్కించుకున్నారు.

దువ్వూరు : మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. చింతకుంట గ్రామంలో రూ.1,04,500లకు కొనిరెడ్డి శ్రీనివాసులరెడ్డి వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. దువ్వూరులోని వనం వీధిలో వినాయకుడి మెడలోని గజ మాలను శీలిశెట్టి చంద్రోశేఖర్ రూ.71వేలకు, లడ్డూను రూ.51,600కు చెన్నంశెట్టి విష్ణు దక్కించుకున్నారు.



మైదుకూరు: నిమజ్జనానికి వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళుతున్న భక్తులు



ఖాజీపేట : కొత్త ఏటూరులో వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న మూలే చిన్న గోపాల్‌రెడ్డి



చాపాడు: సంబరాల నడుమ నిమజ్జనానికి ..

గణనాథునికి ఘనంగా వీడ్కోలు

వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయకుని ప్రతిమలను డప్పు వాయిద్యాల మధ్య నిమజ్జనానికి తరలించారు. యువకులు, మహిళలు కోలాహలంగా నృత్యాలు చేసుకుంటూ నిమజ్జనంలో పాల్గొన్నారు. పోలీసులు నిమజ్జన ప్రాంతాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

–సాక్షినెట్‌వర్క్



కాశినాయన: ఆనంవారిపల్లెలో..



గోపవరం:రాచాయపేట ఎస్సీకాలనీలో..



అట్లూరు: కొండూరులో..











పోరుమామిళ్ల : వేలంలో లడ్డూను దక్కించుకున్న చలమయ్య దంపతులు, అట్లూరు : కమలకూరులో లడ్డూను తీసుకెళుతున్న సిద్దుభాస్కర్‌రెడ్డి, కలసపాడు: ముద్దంవారిపల్లెలో నిమజ్జనం, మల్లకతువలో.., బద్వేలు అర్బన్: నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



మాట్లాడుతున్న సుబ్బరాజు యాదవ్

ప్రొద్దుటూరు : జీపీఎస్‌ను ఒప్పుకోమని పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధిళ్ల సుబ్బరాజు యాదవ్ తెలిపారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో బుధవారం ఎస్టీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్యారెంటీ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ జీపీఎస్‌ను బలవంతంగా రుద్దటాన్ని ఒప్పుకోవాలని, మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేసినట్లుగానే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయులతో కలసి పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. సమావేశంలో ఎస్‌టీఎఫ్ నాయకులు రామ్మోహన్, వినోద్‌కుమార్, నరేష్, జోసెఫ్, గురయ్య, హరి రామకృష్ణ, లక్ష్మీ చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సేవలు వరం



మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య, సంరక్షణ కేంద్రాల సేవలు పేదలకు వరమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఈశ్వర్‌రెడ్డినగర్‌లో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో పాల్గొన్న ఆయన ప్రజలకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలందరికి వివరించాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బీపీ వరప్రసాద్, సీహెచ్‌ఓ సీనారేచల్, ఆరోగ్య కార్యకర్తలు సుబ్బయ్య, అరుణ, దీప్తి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కోడూరు : ఆయుష్మాన్ భారత్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్‌లు పేర్కొన్నారు. బుధవారం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా కార్డును ప్రజలకు అందించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సు పుష్పాంజలి, ఆరోగ్య పర్యవేక్షకులు విజయలక్ష్మి, ఫార్మసిస్టు వెంకటేశ్వర్లు, ఆరోగ్యమిత్ర సుధాకర్‌రెడ్డి, స్టాఫ్ నర్సులు వేదవతి, సునీత, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ తనిఖీ

బి.కోడూరు : మండలంలోని పెద్దుళ్లపల్లె హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను బుధవారం బద్వేలు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై.చంద్రహాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి నాగమణి, ఆరోగ్య పర్యవేక్షకులు జాన్‌విలియం, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అక్కినేని శతజయంతి



అక్కినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న అభిమానులు

ప్రొద్దుటూరు క్రైం : ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలను బుధవారం ప్రొద్దుటూరులో అక్కినేని అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లం రవిశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. అక్కినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీకృష్ణాలయంలోని గోశాల, బొల్లవరలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర గోశాల, శివాలయంలో ఉన్న గోవులకు, కామనూరు వద్ద ఉన్న శ్రీప్రసన్న వేణుగోపాల మాధవ గోశాలలోని 100 గోవులకు ఆకుకూరలు, అరటి పండ్లు, గోధుమ పిండి, తీపి బెల్లం, కూరగాయలు పంపిణీ చేశారు. ఏడాది పాటు ప్రతి నెల అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలను నిర్వహిస్తామని రవిశంకర్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీకృష్ణాలయ కమిటీ ప్రెసిడెంట్ చల్లా రాజగోపాల్ యాదవ్, డాక్టర్ టీడీ వరుణ్‌కుమార్‌రెడ్డి, చాపాడు మండల పరిషత్ సూపరింటెండెంట్ రామాంజనేయులు, అక్కినేని అభిమానులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

బి.కోడూరు : ఆధునిక వ్యవసాయ పద్ధతులపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని మేకవారిపల్లె రైతుభరోసా కేంద్రంలో నాలుగు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పథక అధికారి బి.వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దుళ్లపల్లె ప్రాజెక్టు పరిధిలోని మేకవారిపల్లె, పాపనపల్లె, పెద్దుళ్లపల్లె, తుమ్మలపల్లె, ప్రభలవీడు, తంగేడుపల్లె గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులు హాజరు కావాలని కోరారు.

దళిత నాయకుడు హఠాన్మరణం



సగిలిడేవిడ్ (ఫైల్)

కలసపాడు : మండలంలోని లింగారెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని హృదయపేటకు చెందిన సగిలిడేవిడ్ (52) బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సూదా రామకృష్ణారెడ్డి, అంకన గురివిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, మహానందిపల్లె సర్పంచ్ దేవసాని శ్రీనివాసులరెడ్డి, దళిత నాయకుడు సగిలిథామస్, ఎంపీటీసీ సగిలి రమేష్, మన్యం మల్లికార్జునరెడ్డి నివాళులర్పించారు.

గృహసారథుల బీమాకు సహకరించాలి

ప్రొద్దుటూరు : గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించిన గృహ సారథుల బీమా ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు సహకరించాలని జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ వల్లూరు నాగేంద్రారెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించిన సచివాలయాల ఇన్‌చార్జిలతో ఆయన బుధవారం సాయంత్రం ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వల్లూరు నాగేంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందు చూపుతో సచివాలయాలను ఏర్పాటు చేయడమేగాకుండా వాటి పరిధిలో పనిచేసే కన్వీనర్లు, గృహ సారథులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. కన్వీనర్లకు రూ.10లక్షలు చొప్పున ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, ఈ ప్రక్రియ 90 శాతం వరకు పూర్తయిందన్నారు.

ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న పి.సుబ్బరాయుడు

ప్రొద్దుటూరు : ప్రభుత్వం మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు జీపీఎఫ్ ఖాతాలు తెరవకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సరెండర్ లీవుల ఎన్‌క్యాష్‌మెంట్ రెండున్నరేళ్లు దాటినా పెండింగ్‌లోనే ఉంచారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనాలు, స్కూల్ స్వీపర్లకు ఫుల్ టైం జీతాలు, ఇంజనీరింగ్ కార్మికుల, పార్కు కూలీలకు, నగర దీపికలకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు ఈనెల 21 నుంచి 27వ తేదీ వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరువుతారని తెలిపారు. 22న మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీ కార్యాలయాల ఎదుట ధర్నాలు, 24న ఆయా కార్యాలయ ఎదుట మానవహారాలు, 26న రీజనల్ డైరెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడుతామని వివరించారు. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లోనైనా మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో 27న రాష్ట్ర సమితి సమావేశం నిర్వహించి దీర్ఘకాలిక పోరాటం ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ వెంకటరమణయ్యకు వినతి పత్రం అందించారు. పట్టణ కార్యదర్శి మధు, ఉప ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్, ఉపాధ్యక్షుడు రూబెన్, సహాయ కార్యదర్శి నిర్మల, ప్రమీల పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బద్వేలు అర్బన్ : తపాలాశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ రకాల పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.శేఖర్‌రావు, ఐపీపీబీ మేనేజర్ శ్రీనిధిలు పేర్కొన్నారు. పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనంలోకి మనం కార్యక్రమంలో భాగంగా బుధవారం సబ్ డివిజన్ పరిధిలోని పోస్టల్ సిబ్బందితో స్థానిక పోస్టల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పథకాలను విరివిగా ప్రజలకు వివరించి వాటి ఫలితాలను కూడా చూపిస్తే ప్రజల్లో మరింత నమ్మకం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేసి తపాలాశాఖ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్‌హుస్సేన్, సబ్ పోస్ట్‌మాస్టర్లు సుబ్బరాయుడు, ధనమ్మ, సబ్ డివిజన్ పరిధిలోని పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.